## మునిసిపల్ చైర్మన్‌కు ఎస్‌పి సునీతారెడ్డి ఆత్మీయ సత్కారం



2

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 26, ఫిబ్రవరి 2026
పేజీలు:4

# పెబ్బేరు సంతకు బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే అవాంతరాలు!


- ప్రజలకు మేలు చేసే ప్రయోజనాలు ఉండాలి గాని, అక్కసుతో ఎమ్మెల్యేపై నిరాధారమైన మాటలు మానుకోవాలి
- వ్యక్తిగత బేషాజలు మనసులో పెట్టుకొని మాజీ మంత్రి మాట్లాడడం సిగ్గుచేటు
- మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ





**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 25:**

ప్రజల హక్కులను పరిరక్షిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంటనే వెనక్కి తీసుకోవాలని, పెబ్బేరు సంత ప్రజలకు అంకితం చేసేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యేపై నిరాధారమైన మాటలు మానుకోవాలనీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ లు డిమాండ్ చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారీ, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్ శరవందలు మాట్లాడుతూ.. ఎన్నో మిగతా 2లో..





# న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

- జిల్లా కోర్టు ప్రాంగణంలో కొనసాగుతున్న న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):**

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని పలువురు సీనియర్ న్యాయవాదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం రెండో రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదులపై జరుగుతున్న వరుస దాడులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాదుల డిమాండ్ ను నెరవేర్చాలని కోరారు. న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు అయ్యేవరకు న్యాయవాదుల ఉద్యమం ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.న్యాయవాదులు ఒకపక్క పాదయాత్ర చేపడుతున్న మరో పక్క రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం చర్చలకు పిలవకపోవడం బాధాకరమని అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ పరిరక్షకులుగా ఉన్న న్యాయవాదుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. మిగతా 2లో..

# సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

## దాతల సహకారంతో వంద హెల్మెట్ల పంపిణీ: డీఎస్పీ కృష్ణకిషోర్

**పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-ఫిబ్రవరి 25:**

ద్విచక్ర వాహనదారులు సురక్షిత ప్రయాణం కోసం హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్ సూచించారు. పెద్దవంగర ఎస్సై చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో "అరైవ్ అలైవ్" కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ గణేష్‌తో కలిసి డీఎస్పీ మాట్లాడారు. హెల్మెట్ ధరించని కారణంగానే అనేక మంది ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. తలకు తీవ్ర గాయాలు కావడం, గోల్డెన్ అవర్స్‌లో సరైన చికిత్స అందకపోవడం వల్ల ప్రాణ నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని సూచించారు. లేదంటే మోటారు వాహన చట్టం ప్రకారం అపరాధ రుసుము విధిస్తామని హెచ్చరించారు. ఇంటి నుండి బయలుదేరిన ప్రతి ఒక్కరూ క్షేమంగా తిరిగి ఇంటికి మిగతా 2లో..





# పెబ్బేరు సంతకు బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే అవాంతరాలు!

(మొదటి పేజీ తరువాయి)

ఏండ్ల చరిత్ర ఉన్న పెబ్బేరు సంత పెబ్బేరు ప్రజలకు జీవనోపాధిగా ఆసరాగా నిలుస్తున్న సంతను బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక సంతను కబ్జా చేసే కుట్రలు చేయడం వల్ల ఆటంకాలు ఎదురయ్యాయనీ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న స్థలాన్ని, పెబ్బేరు సంత స్థలాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అనుచరుడికి కట్ట పెట్టేందుకు కుట్రలు చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి చేసిన భూకబ్జా విషయాలపై ప్రజలకు తెలియచెప్పిన ఎమ్మెల్యే పై నిరాధారమైన మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఎమ్మెల్యే పై అసభ్య పదజాలంతో మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజల కోసం అండగా ఉంటూ ప్రజల పక్షిపాతిగా పనిచేస్తున్న ఎమ్మెల్యేపై ఆరోపణలు సహించబోమన్నారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.వరుసగా ఓటమిని అంగీకరించలేకనే మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అక్కస్సుతో ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా, ప్రముఖ న్యాయవాదిగా సేవలందించిన మీరు అసభ్య పదజాలంతో దూశించడం పై తప్పుబాట్టారు. సభ్య సమాజానికి మానవ విలువలను నేర్పించాల్సిందిపోయి, నోటికికొచ్చిన మాటలు మాటాడడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించడంతో కాంగ్రెస్ పార్టీ గెలుపును స్వీకరించలేక, ఓర్వలేని తనంతో, కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాజకీయ విలువలతో కూడిన సమాజాల్లో అన్యాయం జరుగుతున్న సంఘటనలు స్పందించి తనవంతుగా బాధ్యత వహించాలని హితువు పలికారు.ఈ సమావేశంలో ప్రముఖ డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ పరశురాం, కాంగ్రెస్ నాయకులు శివ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు జానకి రాములు, తిరుపతయ్య, పలువురు ఉన్నారు.



# న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

న్యాయవాదులకు పరిరక్షణ చట్టం ఎంతైనా అవసరమని వారన్నారు. రెండో రోజు రిలే దీక్షలో న్యాయవాదులు శ్రీనివాస్ గౌడ్, ఎండి.బాబా, రేణుక, లక్ష్మి, ప్రవీణ్ కుమార్, అజీజ్, కురుమూర్తి దీక్షలో కూర్చున్నారు. దీక్షలో కూర్చున్న న్యాయ వాదులకు వనపర్తి మున్సిపల్ వైస్ చేర్మెన్ మధుసూదన్ గౌడ్, వర్తక సంఘము నాయకులు సుమన్ మాజీ ఎంపీపీ శంకర్ నాయక్‌లు సంఘీ భావం తెలిపారు.

కార్యక్రమంలో భార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్, కార్యదర్శి వెంకటరమణ,సీనియర్ న్యాయవాదులు మోహన్‌కుమార్, చంద్రశేఖరరావు, తిరుపతయ్య గౌడ్, శశిభూషణ్, ఉమా మహేశ్వర్ రెడ్డి, పుష్పలత, గోపాల్‌రెడ్డి, అశోక్‌రావు, మునగారి కృష్ణ, మహమ్మద్, రఘువంశీ, రాజు గౌడ్, త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.



# వధూవరులను ఆశీర్వదించిన యశస్వినీ, ఝాన్సీరెడ్డి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఫిబ్రవరి ౨౫:

తొర్రురు పట్టణంలోని బీఆర్ గార్డెన్ లో నిర్వహించిన తొర్రురు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దొంగరి రేవతి శంకర్ కుమార్తె సాద్వీక-పవన్ కుమార్ ల వివాహ మహోత్సవ వేడుకలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి లు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో కళకళలాడాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో సాన్నిహిత్యంగా ముచ్చటిస్తూ, ఈ శుభకార్యం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు ముద్దసాని సురేష్,భద్రు నాయక్,నాయకులు మహబూబ్ రెడ్డి, బిక్షం గౌడ్, బొమ్మనబోయన వెంకన్న, తాళ్లపల్లి రమేష్,రాంబాబు, చిన్న కోటయ్య, బుచ్చి రాములు,ఎర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)



చేరుకోవడమే "అరైవ్ అలైవ్" కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. దాతల సహకారంతో వంద హెల్మెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పోలీసులు, సుధాకర్, హరీష్, మహేందర్, అనిత తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ చైర్మన్‌కు ఎస్పీ సునీతారెడ్డి ఆత్మీయ సత్కారం

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి మునిసిపల్ చైర్‌పర్సన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మిడిదొడ్డి మాధవి రమేష్ దంపతులను జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి ఆత్మీయ సత్కారం చేశారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ హోదాలో మొట్టమొదటిసారి తన ఛాంబర్ కు వచ్చిన చైర్ పర్సన్ దంపతులకు ఎస్పీ సునీత రెడ్డి శాలువా కప్పి శుభాభినందనలు తెలిపారు. ఆ తర్వాత వారు కూడా ఎస్పీకి శాలువా కప్పి చిరు కానుక అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ నకరకంటి మాధవి సంపత్

**కిస్టాపురం/తొర్రూర్ రూరల్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 25:**



తొర్రూరు మండలం,కిస్టాపురం గ్రామానికి చెందిన నకరకంటి భూలక్ష్మి (భర్త నర్సయ్య ) అనారోగ్యంతో అకాల మరణం చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నకరకంటి మాధవి సంపత్ మరియు గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. భూలక్ష్మి మరణం వారి కుటుంబానికే కాకుండా గ్రామానికి కూడా తీరని లోటని వారు పేర్కొన్నారు. కుటుంబానికి అండగా సర్పంచ్ ఉంటానని, భూలక్ష్మి పదవ రోజు (దశదిన) కర్మ కార్యక్రమాలకు సహాయంగా, మానవీయ కోణంలో సర్పంచ్ మాధవి సంపత్ 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

**గ్రామస్తుల సంతాపం:**

భూలక్ష్మి గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండేవారని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు. గ్రామస్తుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, తన వంతు సహాయాన్ని అందించడం సర్పంచ్ నిరంతర సంకల్పమని గ్రామ పెద్దలు కొనియాడారు. మరణం ఎంతో బాధాకరం, కానీ ఆ కుటుంబం ఒంటరిది కాదు.. గ్రామ ప్రజలందరూ మరియు పంచాయతీ యంత్రాంగం వారికి అండగా ఉంటామని అన్నారు.



## చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు

**కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి ౨౫:**

కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊర్కొండ మండలం మాదారం గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువులో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి గల్లంతైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల మేరకు రాచాలపల్లి గ్రామానికి చెందిన బూర్గుల వెంకటయ్య (42) బుధవారం ఉదయం మాదారం చెరువులో చేపల వేటకు వెళ్లి చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయారని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఈతగాళ్ల సహాయంతో చెరువులో గాలింపు చర్యలు చేపట్టిన వెంకటయ్య ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనతో కన్నీరుపెట్టుకున్నారు. వెంకటయ్య ఆచూకీ లభించే వరకు ఈతగాళ్ల సహాయంతో ప్రయత్నాలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తెలిపారు.





## ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించండి

**కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి ౨౫:**

కల్వకుర్తి పట్టణంలో ఆస్తి పన్ను బకాయిలు మార్చి 31 లోపు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ మహమూద్ షేక్ తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ల తో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ పట్టణంలో ఉన్న ఆస్థి పన్నుల బకాయిల వివరాలను కమిషనర్ వారిని అడిగి తెలుసుకున్నారు. ఆస్తి పన్నులు అకాయిలను వెంటనే చెల్లించాలని లేనియెడల పన్నులు బకాయి ఉన్న వారికి రెడ్ నోటీసు ఇవ్వటం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. నోటీసులకు కూడా స్పందించకుండా పన్నులు చెల్లించని వారిపై తెలంగాణ పుర పాలక చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు. అదేవిధంగా బకాయిలు ఉన్న నల్లా బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని ప్రజలను కోరారు. పట్టణ పరిధిలో ఉన్న వ్యాపారస్థులు తమ వ్యాపారమునకు సంబంధించి ట్రేడ్ లైసెన్స్ లు తప్పనిసరిగా తీసుకోవాలని కమిషనర్ సూచించారు. సమావేశంలో ఏఈ షబ్బీర్ అహ్మద్, మేనేజర్ వి ఎల్ పి రాజ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి ౨౫:**

కల్వకుర్తి పట్టణంలోని ఏడు పరీక్షా కేంద్రాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం మొదటిరోజు బుధవారం ప్రశాంతంగా ముగిసాయి. ఏడు సెంటర్లలో 1700 మంది విద్యార్థులకు గాను 1642 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 58 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎగ్జామ్ చీఫ్ సూపరిండెంట్ బి. రామ్ రెడ్డి తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## సంక్షేమమే పోలీసు శాఖ కర్తవ్యం

- బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించిన కానిస్టేబుల్ భార్యకు విడో కార్పస్ ఫండ్ లక్ష చెక్ అందజేత
- జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):**

పోలీసు కుటుంబాల సంక్షేమమే పోలీసు శాఖ కర్తవ్యమని జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా రేవల్లి పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన శివకుమార్ సతీమణి సుజాతకు బుధవారం పోలీసు విడో కార్పస్ ఫండ్ కింద లక్ష రూపాయల విలువ గల చెక్కును ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు పోలీసు శాఖ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. ప్రభుత్వం ద్వారా వారికి అందాల్సిన అన్ని రకాల ప్రయోజనాలను సాధ్యమైనంత త్వరగా అందేలా చర్యలు చేపట్టనున్నట్లు ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ఏవో సునందన పాల్గొన్నారు.



## బాబా నగర్ డ్రైనేజీ సమస్యలపై పర్యటించిన సాయి జన్ శేఖర్

**నాచారం, (నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి ౨౫:**

నాచారం డివిజన్ పరిధిలోని బాబా నగర్ కాలనీలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ పేర్కొన్నారు. సమస్య పరిష్కారం కాకుండానే కొత్త సిమెంట్ రోడ్డు వేయడం వల్ల కాలనీవాసులు మరింత ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సాయి జన్ శేఖర్ బాబా నగర్‌లో పర్యటిస్తూ సమస్య ఉన్న అన్ని వీధుల్లో కాలనీవాసులతో కలిసి తిరిగి పరిశీలించారు. తక్షణమే మ్యాన్ హోల్ టు మ్యాన్ హోల్ డీప్ క్లీనింగ్ నిర్వహించి, డ్రైనేజీ సిల్ట్ తొలగించాలని డీజీఎం వేణుగోపాల్‌కు ఫోన్ ద్వారా ఆదేశించారు. ఎక్కడైనా ఆటంకాలు ఉంటే వెంటనే రిపేర్ చేయాలని సూచించారు.అయినా సమస్య పరిష్కారం కాకపోతే కొత్తగా అడుగు డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాబా నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.